క్లుప్తంగా

సైదాపురంలో కాంగ్రెస్.. వంగపల్లిలో బీజేపీ ఆధిక్యం

యాదగిరిగుట్ట: లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో యాదగిరిగుట్ట మండలం సైదాపురంలో కాంగ్రెస్, వంగపల్లిలో బీజేపీలు ఆధిక్యం ప్రదర్శించాయి. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సొంత గ్రామమైన సైదాపురంలో కాంగ్రెస్ పార్టీకి 598 ఓట్లు, బీజేపీ 333 ఓట్లు, బీఆర్ఎస్‌కు 247 ఓట్లు వచ్చాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైదాపురంలో కాంగ్రెస్‌కు 811 ఓట్లు రాగా.. బీఆర్ఎస్‌కు 440, బీజేపీకి 16 ఓట్లు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సొంత గ్రామమైనా వంగపల్లిలో ఈ ఎన్నికల్లో బీజేపీకి 850 ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 836, బీఆర్ఎస్‌కు 594 ఓట్లు వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 1126, కాంగ్రెస్‌కు 1194, బీజేపీకి 46 ఓట్లు వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికలతో పోల్చుకుంటే పార్లమెంట్ ఎన్నికల్లో వంగపల్లి, సైదాపురం గ్రామాల్లో బీజేపీకి అధిక ఓట్లు వచ్చాయి.

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడి స్వగ్రామంలో కాంగ్రెస్ లీడ్

మోత్కూరు : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఆయిల్‌ఫెడ్ రాష్ట్ర మాజీ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి స్వగ్రామమైన మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో కాంగ్రెస్‌కు 680, బీఆర్ఎస్‌కు 357, బీజేపీకి 257 వచ్చాయి. గ్రామంలో బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ 323 లీడ్ సాధించింది.

పట్టు నిలుపుకున్న మాజీ ఎమ్మెల్యే 'కూసుకుంట్ల'

చౌటుప్పల్ : పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి సంస్థాన్ నారాయణ పురం మండలంలో బీఆర్ఎస్ మాజీ ఎ మ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి స్వగ్రామమైన లింగంవారిగూడెంలో బీఆర్ఎస్ పార్టీకి 277 ఓట్లురాగా.. కాంగ్రెస్‌కు 196, బీజేపీకి 41 ఓ ట్లు పోలయ్యాయి. సొంతూరులో కూసుకుంట్ల పట్టు నిలుపుకున్నారు. అదేవిధంగా మాజీ ఎ మ్మెల్సీ కర్నె ప్రభాకర్ స్వగ్రామమైన సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి 2794 ఓట్లు వచ్చాయి. బీజేపీకి 1567, బీఆర్ఎస్‌కు 712ఓట్లు వచ్చాయి.

'గుట్ట'మున్సిపాలిటీలో బీజేపీదే పైచేయి

యాదగిరిగుట్ట: పార్లమెంట్ ఎన్నికల్లో యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో బీజేపీ పైచేయి సాధించింది. గత అసెంబ్లీ ఎన్నికలతో పోల్చుకుంటే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కంటే బీజేపీ ఎక్కువ ఓట్లు సాధించింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 542 ఓట్లు రాగా.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో 5,422 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి 3,160 ఓట్లు రాగా.. బీఆర్ఎస్‌కు 1,301 ఓట్లు వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 7,394, బీఆర్ఎస్‌కు 3,012 ఓట్లు వచ్చాయి. యాదగిరిగుట్ట పట్టణంలో బీజేపీకి 2,262 ఓట్లు మెజార్టీ వచ్చింది.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రాజాపేట: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రాజాపేట మండలం బొందుగుల గ్రామానికి చెందిన బరుగు సురేష్(32) ఈ నెల 1వ తేదీన తన భార్యాపిల్లలను తీసుకురావడానికి బైక్‌పై తన అత్తగారి గ్రామమైన సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రానికి బయల్దేరాడు. మార్గమధ్యలో రాజాపేట మండలం నర్సాపురం శివారులో ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సురేష్‌ను హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఉప్పల సాలయ్యకు నివాళి

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్ల గ్రామంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పల ముత్యాలు తండ్రి ఉప్పల సాలయ్య (92) సోమవారం సాయంత్రం మృతి చెందాడు. సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మంగళవారం ముత్యాలును పరామర్శించారు. అనంతరం ఉప్పల సాయిలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు వై. దామోదర్‌రెడ్డి, బొలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కొళ్ళం కృష్ణ, చేడె చంద్రయ్య, పాశికంటి లక్ష్మీనర్సయ్య, రాములు, ఎల్లంకి మహేష్, వెంకటేషం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు సహకరించాలి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని మెయిన్ రోడ్డు వెంట ఇంకా తొలగించని గృహ నిర్మాణాలను మంళవారం మున్సిపల్ సిబ్బందితో కలిసి ఆయన తొలగించారు.

బీజేపీ నాయకుల సంబరాలు

చౌటుప్పల్ : కేంద్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడంపై మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో భిక్షమాచారి, పిల్ల బుచ్చయ్య, అయిలయ్య, ప్రవీణ్, దామోదర్‌రెడ్డి, రంజిత్‌కుమార్, శ్రీనురెడ్డి, జంగయ్య, శ్రీను, జంగయ్య, నర్సింహ, శంకర్, ఎర్ర గణేష్, ముత్తయ్య, మల్లేశం, రమేష్ ఉన్నారు.

హరితహారానికి సన్నద్ధం

- యాదగిరిగుట్ట మండలంలో 22 నర్సరీల్లో మొక్కల పెంపకం
- నాటేందుకు సిద్ధంగా ఉన్న 2లక్షల 20వేల మొక్కలు
- ప్రతి గ్రామంలో 10వేల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు

యాదగిరిగుట్ట రూరల్: హరిహరితహారం కార్యక్రమానికి అధికారులు సన్నద్ధమవుతున్నారు. గత ప్రభుత్వం తెలంగాణకు హరితహారం పేరుతో తొమ్మిది విడతలుగా హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి హరితహారం కార్యక్రమం చేపట్టనుంది. అయితే ఇప్పటికే మండలంలోని గ్రామాల్లో ఉన్న నర్సరీలో మొక్కలను పెంచి హరితహారం కార్యక్రమానికి సిద్ధం చేశారు.

ఈ సీజన్‌లో వర్షాలు ప్రారంభం కాగానే ప్రతి గ్రామానికి 10 వేల మొక్కలు లక్ష్యంగా మండలంలోని 23 గ్రామపంచాయతీలో 2లక్షల20 వేల మొక్కలను పెంచడానికి మొక్కలు నాటేందుకు అధికారులు ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు. ఈ మొక్కలను ఖాళీ ప్రదేశాలతో పాటుగా, ప్రభుత్వ భూములు, కార్యాలయాలు, ప్రయివేటు రంగ సంస్థలు, రోడ్డుకి ఇరువైపులా, ప్రతీ ఇంటి వద్ద ఈ మొక్కలను నాటేందుకు అధికారులు చర్యలు తీసుకోనున్నారు.

పెంచుతున్న మొక్కలు ఇవే..

గ్రామాల్లోని నర్సరీల్లో పలు రకాల మొక్కలు పెంచుతున్నారు. నీడనిచ్చే మొక్కలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. వీటితో పాటు టేకు, అడవి తంగెడు, కానుగు, వేప, ఉసిరి, దానిమ్మ, బాదం, ఈత, ఖర్జూర, సీతాఫలం, గులాబి, గన్నేరు, మందార మొక్కలను కూడా పెంచుతున్నారు. మొక్కలను పెంచడానికి ఆయా గ్రామాల్లో వన సహాయకుడిని నియమించారు. అనునిత్యం గ్రామ పంచాతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ సెక్రటరీ, ఫీల్డ్ అసిస్టెంట్‌లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.



మైలార్‌గూడెం నర్సరీలో నాటడానికి సిద్ధంగా ఉన్న మొక్కలు


సైదాపురం నర్సరీలో ఏపుగా పెరిగిన మొక్కలు

హరితహారానికి ఏర్పాట్లు చేస్తున్నాం



మండలంలోని గ్రామాల్లోని నర్సరీల్లో హరితహారం కార్యక్రమానికి మొక్కలు అందుబాటులో ఉన్నాయి. వర్షాలు ప్రారంభం కాగానే మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ నెల చివరి నాటికి గుంతలు తీసి సిద్ధంగా ఉంచనున్నాం. నాటిన ప్రతి మొక్కను పెంచేలా చర్యలు తీసుకుంటాం.

– కె. నవీన్ కుమార్, ఎంపీడీఓ, యాదగిరిగుట్ట

ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్‌దే హవా

- అసెంబ్లీ ఎన్నికలతో పోల్చుకుంటే బీజేపీకి పెరిగిన ఓట్లు
- మూడో స్థానానికి పరిమితమైన బీఆర్ఎస్

యాదగిరిగుట్ట: ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ హవా కొనసాగింది. కాకపోతే గత అసెంబ్లీ ఎన్నికలతో పోల్చుకుంటే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓట్లు భారీగా తగ్గాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 1,22,140 ఓట్లు రాగా.. పార్లమెంట్ ఎన్నికల్లో 76,595 ఓట్లు మాత్రమే వచ్చాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 9,659 ఓట్లు రాగా.. ఈ ఎన్నికల్లో 61,043 ఓట్లు వచ్చాయి. గతంతో పోల్చుకుంటే 51,384 ఓట్లు అధికంగా బీజేపీకి పడ్డాయి. ఇక బీఆర్ఎస్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో 72,504 ఓట్లు రాగా ఈ ఎన్నికల్లో 42,685 ఓట్లతో మూడోస్థానికి పరిమితమైంది. ఇదిలా ఉండగా.. అసెంబ్లీ ఎన్నికల్లో నోటాకు 659ఓట్లు రాగా ఈ ఎన్నికల్లో 647 ఓట్లు వచ్చాయి.

క్రాస్ ఓటింగ్‌పై చర్చ..

ఆలేరు నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు క్రాస్ ఓటింగ్ చేసినట్లు స్థానికంగా చర్చ జరుగుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 9,659 ఓట్లు మాత్రమే సాధించిన బీజేపీ పార్లమెంట్ ఎన్నికల్లో 61,043 ఓట్లు సాధించడంపై సర్వత్ర చర్చ జరుగుతోంది. బూర నర్సయ్యగౌడ్‌కు ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలతో సంబంధాలు ఉండడంతో పాటు గౌడ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఆయా పార్టీలకు చెందిన నాయకులు బీజేపీకి ఓట్లు వేశారని చర్చించుకుంటున్నారు. కేంద్రంలో బీజేపీ రావాలని యువత, ఉద్యోగులు, నిరుద్యోగులు, పలు కుల సంఘాల నాయకులు బీజేపీకి ఓటు వేయడంతో భారీగా బీజేపీకి భారీగా ఓట్లు వచ్చాయని చెప్పవచ్చు.

ఆలేరు నియోజకవర్గంలో రౌండ్‌ల వారీగా వివరాలు..

రౌండ్	కాంగ్రెస్	బీజేపీ	బీఆర్ఎస్	నోటా
1	2,627	2,943	2,585	23
2	3,187	3,202	1,670	26
3	3,355	3,370	2,476	12
4	2,959	2,817	2,422	18
5	2,656	2,511	1,931	17
6	3,587	2,257	2,452	19
7	3,192	2,147	2,093	22
8	2,786	3,558	1,647	22
9	3,298	3,408	1,825	20
10	3,540	3,359	2,301	33
11	3,160	5,422	1,301	28
12	3,649	2,901	2,111	21
13	3,337	2,899	1,856	42
14	4,274	3,642	1,744	140
15	3,643	2,253	1,964	32
16	3,796	2,442	1,652	32
17	3,942	1,861	1,494	32
18	3,657	1,699	1,869	23
19	3,889	1,884	1,534	09
20	4,013	1,748	1,985	25
21	4,348	2,502	1,867	29
22	3,331	2,085	1,723	22
23	369	133	183	00
మొత్తం	76,595	61,043	42,685	47

భువనగిరిలో మరోసారి సత్తాచాటిన కాంగ్రెస్

- నియోజకవర్గ వ్యాప్తంగా 'చామల'కు 74,319ఓట్లు
- బీజేపీ అభ్యర్థి 'బూర'కు 64,046ఓట్లు
- అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే కాంగ్రెస్‌కు తగ్గిన మెజార్టీ

భువనగిరి : భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి తన సత్తాను చాటింది. లోక్ సభ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి 74,319 ఓట్లు రాగా బీజేపీ అభ్యర్థికి 64,046 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్‌కు 10,273 ఓట్లు మెజార్టీ దక్కింది. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 1,02,742 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థికి 76,541 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్‌కు 26,201 ఓట్ల మెజార్టీ లభించింది. అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే కాంగ్రెస్‌కు కొంత మెజార్టీ తగ్గింది. బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌కు భారీగా ఓట్లు పడ్డాయని చెప్పవచ్చు. ఇదిలా ఉండగా అసెంబ్లీ ఎన్నికల్లో నోటాకు 882 ఓట్లు రాగా ఎంపీ ఎన్నికల్లో 520 ఓట్లు నోటాకు వేశారు.

భువనగిరి నియోజకవర్గంలో రౌండ్ల వారీగా ఇలా..

రౌండ్	కాంగ్రెస్	బీజేపీ	బీఆర్ఎస్	నోటా	రౌండ్	కాంగ్రెస్	బీజేపీ	బీఆర్ఎస్	నోటా
1	3859	3976	2681	29	11	4884	3708	1777	29
2	3913	3346	1756	26	12	4117	4909	1647	45
3	4379	3426	2362	20	13	4034	3484	1716	33
4	3188	3616	1641	12	14	4364	2643	2417	28
5	3410	4790	1372	39	15	4532	2170	1990	38
6	4055	3550	866	33	16	3428	2309	1625	24
7	3495	4647	866	28	17	4064	2494	1636	22
8	4283	4274	2091	25	18	3982	2639	1326	32
9	4357	3195	1717	23	19	1718	900	470	04
10	4257	3970	2097	30	మొత్తం	74,319	64,046	32,053	520

మునుగోడులో కాంగ్రెస్‌కు స్పష్టమైన ఆధిక్యం

చౌటుప్పల్ : భువనగిరి ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించారు. లోక్‌సభ ఎన్నికల్లో మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి 53706ఓట్ల మెజార్టీ లభించింది. గత 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి 119624ఓట్లు, అప్పటి బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి 79034ఓట్లు, బీజేపీ అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డికి 22319ఓట్ల చొప్పున వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిపై 40590ఓట్ల మెజార్టీతో రాజగోపాల్‌రెడ్డి విజయం సాధించారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో మరో 13116ఓట్లు అదనంగా వచ్చాయి. మొత్తంగా నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి 1,08667ఓట్లు లభించాయి. బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌కు 54961ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ 35660ఓట్లు సాధించి మూడో స్థానానికి పరిమితమయ్యాడు. ఆ ప్రకారంగా కాంగ్రెస్‌కు 53706ఓట్ల ఆధిక్యం లభించినట్టయ్యింది. పార్లమెంట్ ఎన్నికలకు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఇన్‌చార్జ్‌గా వ్యవహరించి చామల గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. పార్టీ శ్రేణులు సైతం అంతే పట్టుదలతో పనిచేయడంతో నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు అత్యధిక మెజార్టీ లభించింది.

మునుగోడు నియోజకవర్గంలో రౌండ్‌ల వారీగా..

రౌండ్	బీఆర్ఎస్	కాంగ్రెస్	బీజేపీ
1	1850	4843	2693
2	1617	4824	5445
3	1642	6353	5337
4	2465	6733	4874
5	1654	5036	1978
6	2133	5899	2768
7	1983	6313	2071
8	1874	6701	2612
9	2286	7823	2946
10	1743	5833	2629
11	2254	6516	3712
12	1839	5959	3739
13	2001	5935	3536
14	2518	7379	3351
15	2083	6580	2199
16	2020	5893	1796
17	2106	5854	1853
18	1582	4193	1422
మొత్తం	35660	108667	54961

భూదాన్‌పోచంపల్లిలో కాంగ్రెస్‌కు 2129 ఓట్ల మెజార్టీ

భూదాన్‌పోచంపల్లి : పార్లమెంట్ ఎన్నికల్లో భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీలో బీజేపీ సత్తాచాటగా.. రూరల్‌లో మాత్రం కాంగ్రెస్ పార్టీ ఆధిక్యత ప్రదర్శించింది. భూదాన్‌పోచంపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తన సమీప ప్రత్యర్థి అయిన బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌పై 2129 ఓట్ల మెజార్టీ సాధించారు.

మండలంలో కాంగ్రెస్‌కు..

మండల వ్యాప్తంగా 43,269 మంది ఓటర్లు ఉండగా 37,536 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి 15,283 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు 13,154 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌కు 6727 ఓట్లు వచ్చాయి. మండలంలో బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌పై కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి 2129 ఓట్ల మెజార్టీ సాధించారు.

మున్సిపాలిటీ పరిధిలో బీజేపీకి..

మున్సిపాలిటీ కేంద్రంలో మాత్రం కాంగ్రెస్‌పై బీజేపీ అభ్యర్థి 1176 ఓట్ల మెజార్టీ సాధించడం విశేషం. మున్సిపాలిటీ కేంద్రంలో బీజేపీకి 6100 ఓట్లు రాగా, కాంగ్రెస్‌కు 4924 ఓట్లు, బీఆర్ఎస్‌కు 1635 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి అత్యధికంగా జూలూరులో 633 ఓట్ల మెజార్టీ వచ్చింది. అలాగే బీఆర్ఎస్‌కు ఒక్క ఇంద్రియాల గ్రామంలో మాత్రమే 144 ఓట్ల మెజార్టీ వచ్చింది. మున్సిపాలిటీ పరిధి, మండల వ్యాప్తంగా ఎక్కడ కూడా బీఆర్ఎస్ ప్రభావం కనిపించలేదు. ఇదిలా ఉండగా..మున్సిపాలిటీతోపాటు జలాల్‌పురంలో (29 ఓట్ల మెజారిటీ) బీజేపీ మెజార్టీ సాధించింది. ఇక పోచంపల్లి మున్సిపాలిటీ, మండలంలోని జలాల్‌పురం, ఇంద్రియాల గ్రామాలు మినహా మిగతా 22 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అధిక్యత కనబర్చింది.

పురుగుల మందు తాగి.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి

భువనగిరి క్రైం: పురుగుల మందు తాగిన యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందిన సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రానికి చెందిన గోపబంధు పోడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామానికి చెందిన ఓ రైతు వద్ద వ్యవసాయ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతడి కుమారుడు వసంత్ పోడ్(22) వ్యవసాయ పనులకు వెళ్లకుండా తిరుగుతుండడంతో సోమవారం అతడు మందలించాడు. దీంతో మనస్తాపానికి గురైన వసంత్ పోడ్ వ్యవసాయబావి వద్ద పురుగుల తాగాడు. దీంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన వసంత్ పోడ్‌ను స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం వాహనంలో భువనగిరి జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. అనంతరం అతడిని మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్‌ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

'చామల' గెలుపుపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో కాంగ్రెస్ శ్రేణులు బాణా సంచాలు కాల్చి చిందులు వేశారు. స్థానిక వినాయక చౌరస్తా వద్ద ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కాంగ్రెస్‌శ్రేణుల గజమాలతో సత్కరించారు. ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు చూపించిన ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలకు ఎప్పటికి రుణపడి ఉంటాన్నారు. మునుగొడు ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ కుమార్తె జైలులో ఉందని కేసీఆర్‌ను, అల్లుడిని, కుమారుడిని జైలు పంపేంది ఖాయమన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌తో పెట్టుకోవద్దని ఎన్నడో చెప్పామని కాని మాతో పెట్టుకున్నాడని అనుభవించక తప్పదని హెచ్చరించారు. ర్యాలీలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మునిసిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక ప్రమోద్ కుమార్, సభ్యుడు తంగళ్ళపల్లి రవికుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేశ్, మునిసిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ ఉన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని వంగపల్లి, చిన్నకందుకూరు, మహబూబ్‌పేట, సైదాపురం, చొల్లేరు, తదితర గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు చేపూరి సత్తిరెడ్డి, గుర్రం బాలస్వామి, గాజుల రవికుమార్, కుందె సిద్దులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: భువనగిరి ఎంపీగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపొందడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం పట్టణ కేంద్రంలో సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బందారపు బిక్షపతి ఆధ్వర్యంలో బాణాసంచాలు కాల్చి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో పెలిమెల్లి శ్రీధర్, పన్నీర్ భరత్, కలకుంట్ల శేఖర్‌గౌడ్, బండారి హరిప్రసాద్, బిట్టు కిషోర్, బూడిద భాస్కర్, గుడ్ల నరేష్ పాల్గొన్నారు.

రామన్నపేట : భువనగిరి ఎంపీగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు మంగళవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. నకిరేకల్ నుంచి భువనగిరి వెళ్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలకు స్వీట్లు తినిపించారు. వేడుకల్లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దీన్, నాయకులు గోదాసు పృథ్వీరాజ్, ఎండీ ఖరీం, నంగునూరి యాదయ్య, కొమ్ము శేఖర్, మినుముల సందీప్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : భువనగిరి ఎంపీగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్‌పట్టణ అధ్యక్షుడు సీత సుధాకర్, నాయకులు తడక రమేశ్, తడక గౌరీశంకర్, భోగ విష్ణు, కర్నాటి బాలరాజు, పాలాది యాదగిరి, గునిగంటి వెంకటేశ్, అంకం పాండు, కీర్తి సంజీవ, జయసూర్య, గుండు ఉప్పలయ్య, రుద్ర చందు, అరవింద్, అంకం వినోద్, జినుకల కుమార్, చెన్న బత్తిని యాదగిరి, మహేశ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : భువనగిరి ఎంపీగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఘన విజయం సాధించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, మాజీ సింగిల్‌విండో చైర్మన్‌లు వెల్గ రాజశేఖర్‌రెడ్డి, చెన్నగోని అంజయ్యగౌడ్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


భువనగిరిటౌన్ : విజయసంకేతం చూపుతున్న ఎమ్మెల్యేలు, నాయకులు


సంస్థాన్‌నారాయణపురంలో..


మోత్కూరు : సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు


వలిగొండలో..


యాదగిరిగుట్టలో..

ఆత్మకూరు(ఎం): భువనగిరి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, భాస్కర్, ఎద్దు వెంకటేశ్వర్లు, కోరె మల్లేశం, సుభాష్‌రెడ్డి, నోముల యాదగిరి, తవిటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మోటకొండూర్: భువనగిరి ఎంపీగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి భారీ మోజార్టీతో గెలవడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని చాడ గ్రామంలో పార్టీ శ్రేణులు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పన్నాల నవీన్‌రెడ్డి, రేగు చంద్రశేఖర్, శ్రీనివాస్, వెంకట్‌మల్లేష్, జయంత్ రెడ్డి, శ్రీనివాస్, మంగయ్యగౌడ్ పాల్గొన్నారు.

వలిగొండ : భువనగిరి ఎంపీగా ఛామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాశం సతి రెడ్డి, తుమ్మల యుగందర్ రెడ్డి, బడుగు సత్యనారాయణ, బోళ్ల శ్రీనివాస్, కుందారపు కొమురయ్య, పల్లెర్ల రాజు, కంకల కిష్టయ్య, ఎమ్మె లింగ స్వామీ, బతిని లింగయ్య, సహదేవ, పల్లెర్ల సుధాకర్ ,ఖుర్షీద్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : భువనగిరి ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఆ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో రామిడి జంగారెడ్డి, వెంకటేష్, రామిడి శ్రావణ్ ప్రసాద్ రెడ్డి, మల్లా రెడ్డి, శ్రీహరి, జయంత, శానూర్, యాదగిరి, స్వామి, నర్సింహ, శంకర్, ఖాజా బాయ్, మల్లయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

గుండాల : భువనగిరి ఎంపీగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలవడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రాంరెడ్డి, ఎండీ షర్ఫోద్దిన్, ఇమ్మడి దశరథ గుప్తా, సిరాజోద్దిన్, అన్నెపర్తి యాదగిరి, రామచంద్రయ్య, పి.వెంకన్న, కె.భాస్కర్, బక్కయ్య, వర్రె యాదయ్య, అంజయ్య, ప్రశాంత్, రవికుమార్, రాజు, నవీన్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం(తుర్కపల్లి) : భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ తుర్కపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు మధుసూధన్ రెడ్డి, శంకర్ నాయక్, చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీలు మోహన్ నాయక్, కానుగంటి శ్రీనివాస్, సొన్నాయిల రఘు, మహేందర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

రాజాపేట: భువనగిరి ఎంపీగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపొందడంపై కాంగ్రెస్ నాయకులు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచాలు కాల్చి స్వీట్‌లు పంపిణీ చేసుకుని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేందర్‌గౌడ్, సురేందర్ రెడ్డి, పెంటయ్యగౌడ్, రాంజీ నాయక్, సుధాకర్, నరేష్, బల్లయాదేశ్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమారెడ్డి గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి, ఎంపీటీసీ పెండెల భారతమ్మ, గూడెపు పాండు, కడారి రమేష్, అశోక్ రెడ్డి, నమేష్, మల్లేష్, సింహాద్రి, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : భువనగిరి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపొందడం పట్ల మంగళవారం మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్, పట్టణ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి, కారుపోతుల వెంకన్న, మందుల సురేష్, శ్రీనివాస్‌రెడ్డి, నాగార్జున్‌రెడ్డి, సూదగాని పాండు, కోమటి మత్స్యగిరి, బయ్యని రాజు, మధు, ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ, ప్రమీల, సోమనర్సమ్మ, గుండు శ్రీను, మెంట సురేష్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: భువనగిరి ఎంపీగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపొందడంపై సంస్థాన్ నారాయణపురం, జనగాం తదితర గ్రామాలోల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, ప్రేంచందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, మందుగుల భాలకృష్ణ, కొన్‌రెడ్డి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.


చౌటుప్పల్ : మిఠాయిలు తినిపించుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు


భూదాన్‌పోచంపల్లి : బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకుంటున్న నాయకులు


రామన్నపేట : కాంగ్రెస్ కార్యకర్తలకు స్వీటు తినిపిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం